## క్లుప్తంగా

### పెండింగ్ ఈ-చలానాలు చెల్లించకపోతే కోర్టుకే



వాహనదారుల పత్రాలను పరిశీలిస్తున్న ట్రాఫిక్ ఎస్సై, ఏఎస్సై

**చీరాల టౌన్:** ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లు పెండింగ్‌లో ఉన్న ఈ-చలానాలను నెలాఖరుకల్లా చెల్లించి రసీదులు పొందాలని పట్టణ ట్రాఫిక్ ఇన్‌చార్జి ఎస్సై డి.సాల్మన్‌రాజ్ సూచించారు. సోమవారం పట్టణంలోని ముంతావారి సెంటర్, ముక్కోణంపార్కు సెంటర్, మసీదు సెంటర్, గడియార స్తంభం సెంటర్ ప్రాంతాల్లో ఈ-చలానాలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాల పట్టణ పరిధిలో 4752 వాహనాలకు చలానాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. చలానాలు చెల్లించని వాహనాలను కోర్టుకు పంపిస్తామని ఆయన హెచ్చరించారు.

### బిల్లుల మంజూరుకు చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ శ్రీలక్ష్మి

**చినగంజాం:** చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులను సకాలంలో మంజూరు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ భవనం శ్రీలక్ష్మి అన్నారు. సోమవారం ఇంకొల్లు మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ బండారు అనూష అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జెడ్పీటీసీ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన భవన నిర్మాణాలు చేశారన్నారు. బిల్లులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఈ విషయమై జిల్లా పరిషత్ సమావేశంలో చర్చకు తీసుకువచ్చి మాట్లాడతానన్నారు. చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామంటూ గంగవరం ఎంపీటీసీ మేకల రాజగోపాల్‌రెడ్డి, ఇంకొల్లు ఎంపీటీసీ రావి పేరయ్యలు సమస్యను సభలో తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు శాఖల ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ, ఏపీఎం తేళ్ల మోహనరావు, కో ఆప్షన్ సభ్యుడు సుభాని, ఎంపీటీసీ అయేషాబుడే, సర్పంచ్‌లు సుమతి, సుబ్బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

### చేనేత వస్త్ర ఉత్పత్తులపై జీఎస్టీ ఎత్తివేయాలి



మాట్లాడుతున్న జనసమైఖ్య సభ్యులు

**వేటపాలెం:** చేనేత వస్త్ర ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ వెంటనే ఎత్తివేయాలని రాష్ట్ర చేనేత జన సమైఖ్య నాయకులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ నూలు మిల్లు సెంటర్‌లో రాష్ట్ర చేనేత జన సమైఖ్య ఆధ్వర్యంలో చేనేత వస్త్ర ఉత్పత్తులపై జీఎస్టీ ఎత్తేయాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా జనసమైఖ్య నాయకులు మాట్లాడుతూ చేనేత రంగాన్ని ఉపాధి కల్పనా రంగంగా ప్రభుత్వం గుర్తించి ఉపాధి హామీ పథకం అమలు చేసి జీవన భద్రత కల్పించాలని కోరారు. యారన్‌పై రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం కేంద్ర ప్రభుత్వం 20 శాతం సబ్సిడీ ఇవ్వాలన్నారు. రిలే నిరాహార దీక్షల్లో చేనేత కార్మికులు బండారు బాలాజీ, గిద్దలూరి శ్రీనివాసరావు, మన్నం వెంకట మురళీకృష్ణ, పింజల వెంకట సుబ్బారావు కూర్చున్నారు. కార్యక్రమంలో చేనేత జన సమైఖ్య నాయకులు వావిలాల దాసరధి, సజ్జా శ్రీనివాసరావు, లేళ్ల భాస్కరరావు, దేవన హేమసుందరరావు తదితరులు పాల్గొన్నారు.

### నేడు వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

**చీరాల టౌన్:** మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఖాళీగా ఉన్న 15 వలంటీరు పోస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న 92 మంది అభ్యర్థులకు మంగళవారం ఉదయం నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో నేతాజీ తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, పాస్‌పోర్టు ఫోటోలు, ఆధార్‌కార్డుతో విధిగా ఇంటర్వ్యూలకు మండల పరిషత్ కార్యాలయానికి హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.

### సమష్టి కృషితోనే ఆదాయం

**చీరాల అర్బన్:** ఉద్యోగుల సమష్టి కృషితోనే ఆర్టీసీకి ఆదాయం సమకూరుతుందని డిపో మేనేజర్ జె.శ్యామల అన్నారు. సోమవారం చీరాల ఆర్టీసీ డిపోలో గత నెలలో అధికంగా ఆదాయం తెచ్చిన ఉద్యోగులకు బహుమతులను అందించారు. వీరిలో ఎం.కొండయ్య (డ్రైవర్), జి.శ్రీనివాసరావు (కండక్టర్), జి.రాజశేఖర్ (కండక్టర్)లకు బహుమతులను ఆమె అందించారు. మెళుకువలు పాటించి ఆయిల్ పొదుపు చేయడం వలన కూడా ఆదాయం తీసుకురావచ్చన్నారు. కార్యక్రమంలో డిపో సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

● నియోజకవర్గ ఇన్‌చార్జ్ కృష్ణమోహన్



సంక్షేమ పథకాలను వివరిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి

**కారంచేడు:** సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అర్హతే ప్రామాణికంగా ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ పేర్కొన్నారు. సోమవారం ఉయదం అయన మండలంలోని కుంకలమర్రు గ్రామంలోని 1,2 సచివాలయాల పరిధిలో పర్చూరు మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరామప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'గడప గడపకు ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదట గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు, శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి దివంగత జువ్వా శ్రీనివాసరావుల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి ఆయన గ్రామంలోని అన్ని ప్రధాన వీధుల్లో గడప, గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లిన అయన ప్రతి కుటుంబానికి వైఎస్సార్ సీపీ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామాల్లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులకు అవసరమైన సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, ఇళ్ల పట్టాల సమస్యలను పరిష్కరించామన్నారు. గ్రామాల్లోని ప్రతి సచివాలయ పరిధిలో అత్యవసర అభివృద్ధి కోసం రూ.20 లక్షలు ప్రభుత్వం మంజూరు చేస్తున్నారన్నారు. గడప, గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, సర్పంచ్ ఈదర సౌందర్య, ఎంపీటీసీ సభ్యురాలు రత్నకుమారి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఈఓపీఆర్డీ రమేష్‌బాబు, ఐకేపీ ఏపీఎం మధుసూదనరావు, వ్యవసాయాధికారి కే శివనాగప్రసాద్, ఎస్సై జీ శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రాధాన్యత



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

● ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

**చీరాల/వేటపాలెం:** మత్స్యకార గ్రామాభివృద్ధికి చర్యలు చేపట్ట నున్నట్లు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి తెలిపారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని కఠారివారిపాలెం గ్రామంలో మత్స్యకారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కరణం, నియోజకవర్గం ఇన్‌చార్జి వెంకటేష్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు తీరప్రాంత మత్స్యకార గ్రామాలైన పొట్టిసుబ్బయ్యపాలెం, కఠారివారిపాలెం, రామచంద్రపురం గ్రామస్తులు మద్దతు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో గ్రామం తమ వెంటే ఉటుందని గ్రామ పెద్ద కాపులు హామీ ఇచ్చారు. గ్రామంలో ఈ 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరగనున్న జాలమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవానికి వారిని ఆహ్వానించారు. వెంకటేష్ మాట్లాడుతూ మత్స్యకారులు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మత్స్యకారులకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద కాపులు కటారి వెంకటేశ్వర్లు, చిన్న కాపులు కఠారి తిరుపతయ్య, కొండూరి బాబు, కఠారి అర్జున్ ఉన్నారు.

వేటపాలెం మండలం తానాకాలనీ పట్టపు గ్రామస్తులు 25 కుటుంబాలు సోమవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో చీరాల ఎమ్మెల్యే కరణం, వెంకటేష్‌లను కలిసి వారి మద్దతు తెలిపారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వారికి పార్టీ కండువాలు కప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కటారి శ్రీను, వాయిల శ్రీను, యోహాను, పి.యేసురత్నం, కటారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గడపలో లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కరణం వెంకటేష్



లబ్ధిదారులతో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

● నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

**చీరాల:** ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ పాలన సాగిస్తుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. సోమవారం చీరాల మండలం బుర్లవారిపాలెం గ్రామ సచివాలయం పరిధిలోని సాయికాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా, వాటిపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నేతాజీ, ఏపీఎం సుబ్బారావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, బుర్ల సాంబశివరావు, వ్యవసాయ సలహామండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ గవిని నారాయణ, బుర్ల మురళి, నాదెండ్ల కోటేశ్వరరావు, గడ్డం శ్రీను, చావలి వాసు, షేక్ మస్తాన్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**వైఎస్సార్ సీపీ పాలనతో ప్రజలు సంతృప్తి**

**చీరాల అర్బన్:** దేశంలో అతికొద్ది కాలంలో రాష్ట్రంలోని కోటి కుటుంబాల ప్రజలను సందర్శించడం, ప్రజలు ప్రజలు ప్రభుత్వం పట్ల వందశాతం సంతృప్తి వ్యక్తం చేయడం దేశంలోనే తొలిసారి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. 'జగనన్నే మా భవిష్యత్తు' మెగా పీపుల్స్ సర్వే కార్యక్రమంపై సోమవారం సాయంత్రం స్థానిక రామకృష్ణాపురంలో ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సాగిస్తున్న పరిపాలనపై వంద శాతం సంతృప్తిగా ఉన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 7న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించారని, ప్రభుత్వం పట్ల ప్రజలు ఎలా ఆలోచిస్తున్నారో జనాభిప్రాయ సేకరణ చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, మల్లెల లలిత, జి.ప్రభాకరరావు, కె.యానాదిరావు, పార్టీ నాయకులు జగదీష్, కోడూరి ప్రసాద్‌రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'జగనన్నే మా భవిష్యత్'కు విశేష స్పందన



సమావేశంలో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

● శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

**అద్దంకి రూరల్:** ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమానికి ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తోందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక ఆర్ అండ్‌బీ బంగ్లాలో 'జగనన్నే మా భవిష్యత్ పీపుల్ సర్వే'పై కృష్ణచైతన్య విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కోటి కుటుంబాలను సర్వేలో భాగం చేయడం ముఖ్య ఉద్దేశమన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నియోజకవర్గంలో 115000 కుటుంబాలకుగాను 80 వేల కుటుంబాలు మిస్డ్ కాల్స్ చేశారన్నారు. రాబోయో ఎన్నికల్లో కూడా జగనన్ననే సీఎం కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. తొలుతగా పీపుల్స్ సర్వేలో పాల్గొన్న కోటి కుటుంబాలపై పీపుల్స్ సర్వే పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బల్లికురవ మండల కన్వీనర్ చింతల పేరయ్య, కొరిశపాడు మండల కన్వీనర్ సాధినేని మస్తాన్‌రావు, బల్లికురవ కన్వీనర్ చింతల పేరయ్య, సంతమాగులూరు కన్వీనర్ రామారావు, అడవిపాలెం జెడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు, అద్దంకి మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ పద్మేష్, కాకాని రాధాకృష్ణమూర్తి, కొల్లా భవనేశ్వరీ స్థానిక నేతలు పాల్గొన్నారు.

# జగనన్న పాలనను మళ్లీ కోరుకుంటున్న ప్రజలు

● నియోజవర్గ ఇన్‌చార్జి కృష్ణమోహన్



విలేకర్లతో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ఆమంచి

**కారంచేడు:** నాలుగేళ్ల జగనన్న సంక్షేమ పాలనను గమనించిన రాష్ట్ర ప్రజలు మళ్లీ ఆయన పాలనే కావాలని కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. సోమవారం అయన మండలంలోని కుంకలమర్రు గ్రామంలోని చెన్నకేశవస్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 'జగనన్నే మా భవిష్యత్తు' మెగా పీపుల్స్ సర్వే కార్యక్రమంపై ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా జగనన్న పాలన సాగిందన్నారు. జగనన్న కులాలు, మతాలు, ప్రాంతాలు అనే తేడా లేకుండా అందించిన సంక్షేమ పథకాలను ఆకర్షితులైన ప్రజలు మళ్లీ ఆయన సంక్షేమ పాలనే కావాలని కోరుకుంటున్నారన్నారు. ప్రతి ఇంటి నుంచి ఆయనకు మద్దతు తెలిపేలా మిస్డ్‌కాల్స్ ఇస్తున్నారన్నారు. రాబోవు ఏడాది కాలంలోను రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అమలు తీరును ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, పర్చూరు మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరామప్రసాద్, జేసీఎస్ మండల కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్, దగ్గుబాటి రామకృష్ణ, యార్లగడ్డ పాపారావు, మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యుదాఘంతో ఇంట్లో మంటలు

**అద్దంకి రూరల్:** విద్యుదాఘంతో మంటలు చెలరేగటంతో సోమవారం సాయంత్రం అద్దంకిలోని ఒకగృహంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు అద్దంకిలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా ఉన్న కలప వ్యాపారి పూండ్ల మోహన్‌రావు ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో మంటలు చెలరేగాయి. కుటుంబ సభ్యులు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వటంతో ఘటనా స్థలానికి చేరుకుని అగ్నిమాపక అధికారులు మంటలను అదుపులోకి తెచ్చారు. గృహోపకరణాలు అగ్నికి ఆహుతయ్యాయని బాధితులు తెలిపారు.

# సైడు కాలువలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**అద్దంకి రూరల్:** అద్దంకి పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్‌లో సైడుకాలువలో పడి గుర్తు తెలియని మృతి చెందాడు. ఈఘటన సోమవారం సాయంత్రం జరిగింది. అందిన వివరాల మేరకు.. పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం ఎదరుగా ఉన్న మెడికల్ షాపు పక్క సందులో సైడు కాలువలో కిందపడటంతో తలకు గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వయస్సు సుమారు 50 సంవత్సరాలు పైన ఉండవచ్చని స్థానికులు చెప్తున్నారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురీకి తరలించారు.

# శాంతి, భద్రతలపై మరింత పర్యవేక్షణ



జీవీ చౌదరి, ఎస్సై, కొరిశపాడు



అనూక్, ఎస్సై, యద్దనపూడి



శ్రీనివాసరావు, ఎస్సై, కారంచేడు



నాగశివారెడ్డి, ఎస్సై, మేదరమెట్ల

● పలువురు నూతన ఎస్సైల బాధ్యతల స్వీకరణ

**కారంచేడు:** గ్రామాల్లో శాంతి భద్రతలపై మరింత పర్యవేక్షణ సాధిస్తామని పలువురు నూతన ఎస్సైలు పేర్కొన్నారు. సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు కారంచేడు ఎస్సై జీ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటివరకు ఈయన బాపట్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో ఎస్సైగా విధులు నిర్వహించారు.

**యద్దనపూడి నూతన ఎస్సైగా అనూక్..**

**యద్దనపూడి:** యద్దనపూడి నూతన ఎస్సైగా అనూక్ విధుల్లో చేరారు. వీరు చినగంజాం ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తూ సాధరణ బదిలీల్లో భాగంగా యద్దనపూడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న రత్నకుమారి బాపట్ల వీఆర్‌కు వెళ్లారు. బదిలీపై వెళ్తున్న రత్నకుమారిని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై అనూక్, సిబ్బంది దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.



సురేష్, ఎస్సై, చినగంజాం

**ఎస్సైల బాధ్యతల స్వీకరణ..**

**మేదరమెట్ల:** కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల, కొరిశపాడు పోలీసుస్టేషన్‌లకు ఇద్దరు ఎస్సైలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మేదరమెట్ల ఎస్సైగా పీ.నాగశివారెడ్డి, కొరిశపాడు ఎస్సైగా జీవీ చౌదరి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని తెలిపారు

**చినగంజాం:** చినగంజాం నూతన ఎస్ఐగా కొమరశెట్టి సురేష్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ పీ ప్రకాష్ నుంచి ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయనకు సిబ్బంది అభినందనలు తెలిపారు.

# బ్రిడ్జి కోర్సులతో మంచి భవిష్యత్

**వేటపాలెం:** బ్రిడ్జి కోర్సులు నేర్చుకొనే విద్యార్థులకు రాబోవు కాలంలో మంచి భవిష్యత్ ఉంటుదని చీరాల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పి రవికుమార్ పేర్కొన్నారు. స్థానిక బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాలలో సోమవారం ఉచితంగా బ్రిడ్జి కోర్స్ ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పదోతరగతి నుంచి ఇంటర్మీడియెట్‌కి వెళ్లే విద్యార్థులకు కావాల్సిన ప్రాథమిక పరిజ్ఞానానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు వారి జీవన ప్రమాణాలు మెరుగు పరచుకునేందుకు మంచి అవకాశం కలుగుతుదని తెలిపారు. ఎన్నో కళాశాలు సంవత్సరాలకే మూతపడుతున్న పరిస్థితుల్లో వందేళ్లకు పైబడి పేద విద్యార్థులకు విద్యను అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న బీబీహెచ్ కళాశాలను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ కోడూరి ఏకాంబరేశ్వరబాబు, విశ్రాంత ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వరరావు, కళాశాల సంయుక్త కార్యదర్శి పీహెచ్ వాసుదేవరావు, మాజీ కార్యదర్శి కే నాగమాంబ, ప్రిన్సిపాల్ పి బాలసుబ్రహ్మణ్యం, గొల్లపూడి సీతారం, నీలకంటేశ్వరరావు పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం




సమస్యలు తెలుసుకుంటున్న కృష్ణచైతన్య

**బల్లికురవ:** రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగనన్న పాలన చేస్తున్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. సోమవారం మండలంలోని కొనిదెన సచివాలయ పరిధిలోని ఎస్సీ కాలనీలో మూడోరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిని బ్రోచర్ల ద్వారా వివరించారు. 2024 ఎన్నికల్లో కూడా జగనన్నకు మద్దతునిచ్చి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల కన్వీనర్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, కెరాజుపాలెం, సొసైటీ అధ్యక్షుడు ఒంగోలు సుబ్బారావు, స్థానిక నేతలు టీ విష్ణు, బుజ్జి ఆంజనేయులు, జంధ్రాజుపల్లి చిన గురవయ్య, గెల్లా హరిబాబు,అమర్‌నాథ్, ఈవోఆర్డి జీ. మహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

**మొక్కజొన్న రైతులను ఆదుకుంటాం..**

షార్ట్ సర్క్యూట్‌తోఅగ్నికి ఆహుతైన మొక్కజొన్న పాలాలకు సంబంధించిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వానికి నివేదిస్తానని కృష్ణచైతన్య అన్నారు. ఆదివారం అంబడిపూడి గ్రామ సమీపంలో అగ్నికి ఆహుతైన మొక్కజొన్న పొలాలను చైతన్య పరిశీలిచారు. ప్రతి రైతు పంట సాగు చేపట్టగానే ఈ-క్రాప్ నమోదుచేసుకోవాలన్నారు. పరిశీలనలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, గ్రామ నాయకుడు ఈర్తినేని పెద్దన్న, మాదాల శివన్నారాయణ, పావులూరి చందు బాధిత రైతులు పాల్గొన్నారు.

### మార్టూరులో 'మా నమ్మకం నువ్వే జగన్'



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

**మార్టూరు:** 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమలో భాగంగా సోమవారం మండల కేంద్రం మార్టూరులోని సచివాలయం-1 పరిధిలో 17 వార్డులో కన్వీనర్ కుందుర్తి గపూర్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రచారం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, సులేమాన్, జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి, ఎస్ఎంబీ రషీద్, కొండ మస్తాన్, ఎంపీటీసీ కరిముల్లా, సోషల్ మీడియా కో కన్వీనర్ షేక్ రఫి, షేక్ కరిముల్లా, బాజీ బాబా, జానీ బాషా, చందుల్లా, ఖైరుల్లా నాయకులు పాల్గొన్నారు.